Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

www.freegurukul.org

వెలుగు లైఫ్

08. మంగళవారం 07.05.2019 www.v6velugu.com

ఆలోచన



# సెల్ఫీకి ఏద్ధతుంది!

సెల్ఫీ..సెల్ఫీ.. సెల్ఫీ.. ఇప్పుడు ఎక్కడైనా దీని పేరే వినిపిస్తోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు...స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు క్షణాల్లో వందల సెల్ఫీలు ..సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం..లైకులు,కామెంట్ల కోసం ఎదురు చూడటం కామన్ అయిపోయింది. ఇక తమ అభిమాన తారలు కనిపిస్తే ..ఎలాగైనా సరే వాళ్లతో సెల్ఫీ తీసుకోవాల్సిందే. దాన్ని సోషల్ మీడియాలో పెట్టాల్సిందే.

మొబైల్ చేతిలో ఉంటే చాలు... మనసుకి నచ్చింది ..మనం మెచ్చింది ఏదయినా క్యాప్చర్ చేసేయొచ్చు అనే వ్యవహార శైలి ఈ మధ్య చాలామందిలో కన్పిస్తోంది. ఇక సెల్ఫీల పాపులారిటి అయితే శ్రుతిమించుతోంది. ఈ సెల్ఫీ పిచ్చి పర్యావరణాన్ని కూడా నష్టం కలిగిస్తుంది. ఈ మధ్య కాలంలో నెదర్లాండ్ తులిప్స్ గార్డెన్‌లో ఒక యువతి తీసుకున్న సెల్ఫీ సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యింది. ఆ యువతి ఫొటో కోసం పూల మొక్కలను తొక్కి పడేసింది. ఐసెల్ఫీ కోసం దాదాపు వందల మొక్కలను పాడు చేసింది.







సెల్ఫీ ప్లీజ్'.. అనే రిక్వెస్ట్ ఇప్పుడు సినీ, గ్లామర్ రంగాల ప్రముఖులకైతే మామూలైపోయింది. ఒకప్పుడు మాత్రం సెలబ్రిటీలు కనిపిస్తే వెంటపడి ఆటోగ్రాఫ్స్ తీసుకునేవారు. కానీ ఇప్పుడు హీరో, హీరోయిన్లు కనిపించగానే సెల్ఫీ పేరుతో వారిని కెమెరాల్లో బంధిస్తున్నారు. ఒకప్పుడు అట్టముక్క నుంచి వీపు దాకా ఆటోగ్రాఫ్‌కు వేదిక చేసేవారు. కానీ ఇప్పుడు ఆ సరదా కనుమరుగవుతోంది. సెల్ఫీ క్రేజ్ ఆటోగ్రాఫ్‌ని వెనక్కి నెట్టింది. ఆటోగ్రాఫ్స్ బుక్ పట్టుకుని తిరిగిన సిటీజనులు..ఇప్పుడు సెలబ్రిటీలతో తీసుకున్న సెల్ఫీలను ఫేస్ బుక్,వాట్సాప్‌లోనో పోస్ట్ చేయడానికి ఉత్సాహపడుతున్నారు.

## ఆటోగ్రాఫ్ అటకెక్కింది

స్మార్ట్ ఫోన్‌రాకతో ఆటోగ్రాఫ్ క్రేజ్ తగ్గింది. సెలబ్రిటీలతో ఫొటోలు దిగే ట్రెండ్ మొదలైంది. సెల్ఫీలు వచ్చేశాక ఆటోగ్రాఫ్ అటకెక్కింది. సెలబ్రిటీలతోసెల్ఫీని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం , లైకుల్ని లెక్కేసుకోవడం ఇప్పుడు లేటెస్ట్ హాబీ .

## హడావుడి కొన్ని రోజులే..

ఇప్పటికీ ఆటోగ్రాఫ్స్‌పై ఆసక్తి చూపే అభిమానులు ఉన్నారు. కానీ చాలా తక్కువ సంఖ్యలో. సెల్ఫీ తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తే లైక్స్ హడావుడి ఒక రెండు, మూడు రోజులు ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి సోషల్ మీడియా పోస్ట్ చేసిన ఫొటోని గుర్తుచేస్తుంది. రెండుమూడేళ్లలో మన గ్యాలరీ నుంచి ఫొటో కనుమరుగైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. కానీ ఆటోగ్రాఫ్ అలా కాదు. ఆ వ్యక్తిని చూసిన ప్రతిసారి ఆటోగ్రాఫ్‌ని తెరిచి చూసుకునే వాళ్లుంటారు. గజిబిజిగా దిగిన ఫొటోలా కాకుండా ఎప్పటికీ ఒక జ్ఞాపకంలా ఉంటుంది.

## అభిమానం హద్దుదాటితే

ఆటోగ్రాఫ్‌లైతే కాపీ చేసినట్టు అనుమానం ఉంటుంది. అదే సెల్ఫీ అయితే తిరుగు లేని రుజువు అనడంలో సందేహం లేదంటారు కొందరు అభిమానులు. అభిమానించే వ్యక్తి కళ్లముందు ఉంటే కెమెరాలో క్యాప్చర్ చేయకుండా పెన్ను, పేపర్ కోసం వెతకడం ఎందుకు అనేది వాళ్ల ప్రశ్న? తమకు నచ్చిన స్టార్లు అంటే ఎవరికైనా అభిమానం వెల్లువెత్తుతుంది. మనమే కాదు సినీ, స్పోర్ట్స్, పొలిటికల్ స్టార్స్ ఎవరైనా సరే ... ఇష్టపడిన వారితో ఏదో ఒక రోజు ఒక సెల్ఫీ దిగాలనుకుంటారు. కానీ ఏదైనా మితిమీరితే మింగుడు పడదనేది తెల్సిందే. అభిమానం పేరుతో సెల్ఫీలు డిమాండ్ చేస్తూ ఫ్యాన్స్ తారల్ని ముప్పు తిప్పలు పెడుతున్నారు. రోడ్‌మీద, రైలు మీద, ..ఎక్కడపడితే అక్కడ జనాలకు పిచ్చెక్కించేలా, కొందరైతే చచ్చిపోయేలా సెల్ఫీలు తీసుకుంటున్నారు.

## ఇబ్బంది పెట్టేస్తోంది

సెల్ఫీ ట్రెండ్ ... సెలబ్రిటీలను తెగ ఇబ్బంది పెట్టేస్తోంది. అభిమానులు కదా అని సర్దుకుపోతుంటే .. సమయం, సందర్భం మరిచి సెల్ఫీలకు పోజులిమ్మంటూ సతాయిస్తున్నారు ఫ్యాన్స్ . అలా అభిమానుల వల్ల ఇబ్బంది పడిన కొందరు తారలు సెల్ఫీ గోలపై ఇలా స్పందించారు...

## శవాల వద్ద సెల్ఫీలా?!

అభిమానులు అంటే అమితాబ్‌కు ఎంతో గౌరవం.. వాళ్లు ఏది కోరినా అమితాబ్ కాదనరు. సోషల్ మీడియాలో అభిమానులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు కూడా. కానీ సెల్ఫీల పుణ్యమా అని .. అమితాబ్‌ను అభిమానులు తీవ్రంగా ఇబ్బంది పెట్టిన సంఘటనలు చాలానే ఉన్నాయి. తన స్నేహితుడి అంత్యక్రియలకు హాజరయిన బిగ్ బీతో సెల్ఫీలు దిగేందుకు అభిమానుల ఉత్సాహం చూపించిన ఘటన బిగ్‌బీని గతంలో తీవ్ర నిరాశకు గురిచేసింది. 'శవాల వద్ద కూడా సెల్ఫీలా.. మరణించిన వారికి కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ..' సోషల్ మీడియా వేదికగా అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారాయన.



'ఫ్యాన్స్‌తో ఫొటో దిగడం నాకు ఇష్టమే, నేను ఇప్పుడున్న స్థాయి నాకు వాళ్లిచ్చిందే అని కూడా నాకు తెలుసు. కానీ, అభిమానులు మరీ దగ్గరగా వచ్చేసి కొంచెం కూడా స్పేస్ లేకుండా సెల్ఫీస్ తీసుకోవడం నాకు నచ్చడం లేదు' అని తరచుగా నగరానికి వస్తున్న బాలీవుడ్ నటి విద్యాబాలన్ అంటోంది.

'ఇప్పుడు ప్రతి ఒక్కరికీ కెమెరా ఫోన్ ఉంది. పర్మిషన్ కూడా అడగకుండా కొందరు పక్కకు వచ్చేసి క్లిక్ చేస్తుంటారు. అది నాకు చాలా సెల్ఫిష్ అనిపిస్తుంది' అంటున్నాడు టాలివుడ్ హీరో సిద్ధార్థ.

'సినీ తారలతో ఫొటోలు దిగాలని అందరికీ ఉంటుంది. కానీ .. అందుకు ఆ సెలబ్రిటీల అనుమతి కూడా తీసుకోకుండా.. ఫొటోలు దిగడం.. ఆపై అనుమతి అడగడం వింతగా అనిపిస్తుంది' అన్నాడు కమల్ హాసన్.

అల్లరి నరేష్‌ని కూడా ఈ సెల్ఫీ సమస్య వేధించింది. ఒక షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కి వెళ్తె డ్రస్ చేంజింగ్ రూంలో ఒక అభిమాని సెల్ఫీ అడిగాడంట. 'ఇక్కడ సెల్ఫీ ఏంటని' అన్నా వినలేదంట. ఆ సెల్ఫీ పిచ్చి చూసే సెల్ఫీ రాజా సినిమా తీశామన్నాడు.

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org